Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 8-10-76

మీ రైస్ మిల్లులకు
వీనుగు మార్కు
రబ్బరు రోలర్లు
—డీలరు—
సాధు నారాయణరావు
అండ్ కంపెని
నెలూరు. ఫోను. 929

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 41

దీపావళి పండుగకు
అనేక
సరికొత్త రకములు
వచ్చియున్నవి.
మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు

## నత్తనడకనవున్న సోమశిల ఇక చురుగ్గా కదుల్తుంది!

సోమశిలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశాడు; ఈ సంవత్సరానికి రెండు కోట్ల రూపాయలిచ్చాడు; రెండు కోట్లు విలువైన్నారు; అంతా సజావుగా జరిగిపోతున్న దనుకుంటున్నాము. కాని పని మందగించి పోయింది. ఆరునెలలు జరిగితే యిప్పటికి ఖర్చయింది 33 లక్షలు — అక్షరాలా ముప్పయిమూడు లక్షలు మాత్రమే! వచ్చే ఆరునెల్లో కొరవ 1 కోటి 67 లక్షలు ఖర్చు పెట్టాలి. లేకుంటే పిల్లెత్తుకపోతుంది. ఎండాకాలమే అరోవంతు ఖర్చుచేయలేక పోతే, వానాకాలం అంత మొత్తం ఖర్చు చేయడం సాధ్యమవుతుందా? ఈ సమస్య యింతవరకు ఎవరి మనసుకూ రాలేదు.

ముఖ్యమంత్రి వెంగళరావు సోమశిల కు పునాదిరాయి వడవేయడమేకాదు, 2కోట్లు మంజూరు చేయడమేకాదు, పని ఎట్లా సాగుతున్నది అని పలుమారు అడుగు తున్నారు. శ్రీ అనం సంజీవరెడ్డి కనపడ్డ ప్పుడల్లా ప్రశ్నిస్తున్నాడు. ఆ పోరుపడ లేకనో, అది యింటి వ్యవహారం (అత్త గారు తాలూకా అంటే ఆయన యిల్లేకదా!) కాకడంవల్లనో సంజీవరెడ్డి అత్త గారు ఎం ఎల్. ఎ. శ్రీహరినాయుణ్ణి వెంటబెట్టు కొని 1తేది సోమశిలప్రాజెక్టుస్థలాన్ని పర్య వేక్షించి, జరిగిన — జరుగుతున్న పనులను కంటితో చూచివచ్చారు.

**ముఖ్యమంత్రి శ్రద్ధాసక్తులు— సంజీవరెడ్డి జనార్దనరెడ్డి కామాక్షయ్య రాయబారం**

సంజీవరెడ్డిగారి ఈ విజిట్ వల్ల ప్రాజెక్టు పని నత్తనడక నడుస్తున్నదని మరీ స్పష్ట మైంది. భవనాలు కట్టారు; డైవర్షన్ కాల్వ దేవస్థానం చుట్టూ త్రవ్వారు. ఈ కార్య కలాపాలకు మాత్రం 33 లక్షలు ఖర్చు యింది పని ఎందుకు ముందుకు సాగలేదు

— కొరవ 5వ పేజీలో

## మాజీ ప్రధాన న్యాయమూర్తి చంద్రారెడ్డి కాలధర్మం



మన మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పలగాని చంద్రారెడ్డి 7 తేది ఉదయం మద్రాసులో కన్నుమూశారు. ఇటీవల కొద్ది నెలలుగా ఆయన బాగా జబ్బునపడ్డారు; జీవన్మరణాలమధ్య ఊగిసలాడారు. ఆయన వయస్సు 72.

చంద్రారెడ్డిగారు నెల్లూరీయులు. కోవూరుతాలూకా దామరమడుగు ఆయన స్వస్థలం. సంపన్న కుటుంబానికి చెందిన వారు. 1928 లో మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా జీవితం ప్రారంభించి, ఆ పరమపద సోపానపటంలో అన్నీ నిచ్చె నలేకాగా, ఒక్కొక్క అంతస్తూ దాటు కుంటూ కడకు రెండు రాష్ట్రాల హైకోర్టు లకు ప్రధానన్యాయమూర్తిత్వం, గవర్నర్ పదవులను నిర్వహించిన పరిపూర్ణ జీవి ఆయన.

—కొరవ 5వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే తయారుచేయబడిన అధునాతనమైన



Vijai pushpak

విజయ్ పుష్పక్ స్కూటర్లు

అధరైజ్డు డీలర్లు:

M/s. శ్రీ జనార్దన ఏజన్సీస్

పినాకిని సూపర్ మార్కెట్ - నెల్లూరు.

**10-10-76 తేదినుండి స్కూటర్లు బుకింగ్ ప్రారంభించబడును.**

స్కూటరుకు రూ 250 లు అడ్వాన్సుకట్టి మీ స్కూటరును బుక్ చేసుకొనవచ్చును. మొదటిరోజున స్కూటర్లును బుక్ చేసుకొన్నవారు స్కూటర్ డెలివరీ యిచ్చేరోజున ఆకర్షణీయమైన బహుమతిని పొందవచ్చును.



## మిత్రుడు స్వర్గవాసి మెట్టా రాజగోపాలరెడ్డి-

మీ స్నేహం మా హృదయాలలో నిరంతరం వెలిగే దీపం
మీ అనుబంధం ఎప్పుడూ వీడని మంచి గంధం
మీ మంచితనం ఎల్లవేళలా మమ్మలరించే వెన్నెలజల్లు
మీ ఆప్యాయత... ఆదరణ... ఇన్నేళ్ల మీ సాహచర్యం...
విల్లా మరచిపోగలం ఎన్నటికైనా!

**మీరు వెళ్లిపోయారు—మమ్మల్నీ, ఎందరో**
**మిత్రులనూ తీరని విచారంలోవదలి!**

మీరైతే వెళ్ళిపోయారుకానీ మీ చల్లని జ్ఞాపకాలు మాకు
దూరం కాగలవా ఎన్నాటికైనా! మీ గంభీర రూపమే
మా కన్నులముందు. అభిమానం జాలువారే మీ పలకరింపు.
అర్థంపూరితమైన మీ చిరునవ్వు ముద్రలే మా మనోఫలకాలమీద!
ఒక ఆత్మీయుణ్ణి, మంచి మనస్సుకల్గిన మనిషిని, సంస్కారమెరిగిన
సహృదయుణ్ణి, నిర్మల వర్తనుణ్ణి కోల్పోయామన్న బాధ
అంతరాంతాలలో కలుక్కుమన్నప్పుడంతా మీ స్నేహగంధం
మాకు దూరం కాలేదన్న ఊరడింపు కల్గుతూంది.
విచార సాగరంలోవున్న మీ కుటుంబానికి సంతాపం తెలియజేస్తూ,
కన్నీటి దోసిళ్ళతో మీకు వీడ్కోలు యిస్తున్నాము.

—చిల్లకూరు రమణారెడ్డి,
మహమ్మద్ బషీరుద్దీన్ అహమద్,
రేబాల విజయకుమార్ రెడ్డి,
కొండూరు కోదండరామరెడ్డి,
కంచర్ల రంగయ్యచౌదరి,
లేబూరు సుబ్బారెడ్డి,
సూరం గోపాలరెడ్డి.



బంధుమిత్ర ప్రేమాస్పదుడు, సజ్జన సౌజన్యమూర్తి

## మెట్టా రాజగోపాలరెడ్డి

**4-10-76 తేది సాయంత్రం దివంగతులైనారు**

— వారి అపరక్రియలు —


18-10-76 సోమవారం నిలుపు
19-10-76 మంగళవారం పందిలి
20-10-76 బుధవారం ఎత్తురేపు

తాళ్ళపూడిలో మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుతాము.

మెట్టా శ్రీదేవమ్మ - భార్య

మెట్టా వెంకటరమణారెడ్డి - రామాక్షమ్మ
చెంచురెడ్డి - పద్మావతమ్మ
సుబ్బారెడ్డి - శ్యామలమ్మ
చంద్రశేఖరరెడ్డి - రమణమ్మ
సనత్కుమారరెడ్డి కోడళ్ళు.
రామచంద్రారెడ్డి
కుమారులు.

తిక్కవరపు రామచంద్రారెడ్డి - అల్లుడు.



## అగ్నిప్రమాదాలను అరికట్టండి
## అమాయకుల ప్రాణాలను రక్షించండి



వెలిగించిన అగ్గిపుల్లలు, కాలుతున్న సిగెరెట్టు పీకలు పారవేయకూడదు



సులభంగా మండుకొనే వస్తువులు, ద్రావకం, ప్రేలుడు పదార్థాలు, బాణాసంచాలు మొదలైనవి వెంటతీసుకొని పోరాదు. రానున్న దీపావళి ఆకర్షణకు లోనుకాకండి



రైలు పెట్టెలలో స్టౌలు వెలిగించరాదు

ప్రేలుడు పదార్థాలు, త్వరితంగా అంటుకొనే వస్తువులు అపాయకరమైన వస్తువులను ప్రయాణీకుల రైళ్లలో వెంటతీసుకొని వెళ్లుట భారత రైల్వే చట్టం ప్రకారం గట్టిగా నిషేధించబడింది. చట్టాన్ని వ్యతిరేకించిన వారికి దండన తప్పదు.

రక్షణ వ్యవస్థ – దక్షిణ మధ్య రైల్వే

నెల్లూరులో తొలిసారిగా

అఖిలభారత స్థాయిగల్గిన సంగీతకారుల

## హిందూస్థానీ కచ్చేరీలు

హార్మోనియం పితామహుడు
శ్రీ అంబాప్రసాద్

'తబలా నవాబ్'
ఉస్తాద్ షేక్ దావూద్

సంగీత ప్రవీణ
శ్రీమతి మీరాబాయ్ వస్నే

మధుర గజల్ గాయకుడు
శ్రీ విఠల్‌రావు
(సంగీత దర్శకుడు)

ఈ అపూర్వ సమ్మేళనం

**16-10-76 శనివారం రాత్రి 9-30 గం.**
**17-10-76 ఆదివారం సాయంత్రం 7 గం.**

## నెల్లూరు టౌన్‌హాలులో

సంగీతవిందు చేస్తుంది

అంబాప్రసాద్, దావూద్‌గారల సోలో ప్రత్యేక విశిష్టత.

**రేట్లు : రు 25, రు 10, రు 5**

టిక్కెట్లు టౌనుహాలువద్ద 14 తేది సాయంకాలం నుండి దొరకును.

ఆర్గనైజర్ . వి. సత్యనారాయణ
నెల్లూరు.